grammar in his treatise called Ashtadhyayi. Basic elements such as vowels and consinuants, parts of speech such as nouns and verbs were placed in classes. The construction of compound words and sentences was elaborated through ordered rules operating on underlying structures in a manner similar to current formal language theory. Backus – inventor of the Backus Normal Form (BNF) used notation similar to Panini to describe the syntax of modern computer languages.

Panini's work provided an example of scientific notational model that propelled later mathematicians to use abstract rotations in characterizing the algebraic equations and presenting algebraic theorems and results in a scientific format.

The Kerala Schoool

The study of mathematics slowed down after the onslaught of Islamic invasion of India. This had occurred especially in Northern India. At that time, an important school of mathematics blossomed in Kerala in the South. Madhava (14 Century A.D.) made important mathematical discoveries that would not be identified by European mathematicians until at least 2 centuries later. Historians of mathematics considered his contributions to be instrumental in taking mathematics to the next stage, that of modern classical analysis. Important discoveries by the Kerals mathematicians included the Newton–Gauss interpolation formula, the formula for the sum of infinite series and series notation for pi. Charles Wish published in the Transaction of the Royal Asiatic Society of Great Britain and Ireland (1835) recognizing that the Kerala school had anticipated by almost three hundred years many European developments in the field.

The Spread of Indian Mathematics.

Knowledge of Indian mathematics spread to Arabia through translation of mathematical texts into Arabic and Persian. The Arabic and Persian's scholars acknowledge that India is the source of knowledge, thought and insight.

Indian algebra and trigonometry reached Europe through a cycle of translations, traveling from the Arab world through Spain and Sicily and eventually penetrating all of Europe.

Indian mathematical manuscripts of the Kerala school reached Europe through Jesuit priests who served in Kerala. These documents were the largest repository of astronomical documents. In Europe, these manuscripts reached Pisa, Italy (where Galileo Cavalieri, and Walths spent time), Padan (where James Gregory studied) and Paris (where Mersenne, Fermat and Pascal lived).

The Indian science of mathematics played a pivotal role not only in the industrial revolution of Europe but in the scientific developments that have occurred since. Not only did India provid the financial capitol for the industrial revolution, it also provided vital elements of the scientific foundations without which humanity could not have entered this modern age of science and technology!

## Care to join Rat Race?..
## Story of the Mexican village continues...

In the May – June 2004 issue of Telugu Jyothi, editor Murty Bhavaraju published a story from an anonymous contributor (pg. 7). This story reminded me of my childhood. I grew up with my grandparents in Kakinada, East Godavari District in Andhra Pradesh. Fifteen miles from Kakinada, my cousin brother (older than me) lived in a village called Pulimeru. When ever I found time, I used to visit him. Unlike the Mexican village in the story, Pulimeru is a farmland and people made their living by cultivating the fertile land. I vividly remember life in that village during 1950s. They lived a leisurely life, spent everyday playing games or Dasavatharam card games, and listend to Harikathas. Of course they worked hard to cultivate their fields and raise their cows for milk. Again, I visited the same village 40 years later (1990s) to see my brother. To my surprise, the village I knew in 1950s no longer existed. What happened? At that time, I realized the world and its surroundings are not static and the dynamic processes that contribute to changes make man to adapt to the changing conditions.

If the Mexican fisherman followed the advice of the Harvard MBA graduate and returned to his village after 25 years, he would get a shock!

To our youngsters, my advice is "where there is no vision, people perish". Learn to adapt!

- By Dr. Rama K. Jonnada

---

**Fouth America telugu sAhitI sadassu**
**(Fourth Telugu Literary Symposium of America)**
**Bridgewater, New Jersey October 9-10, 2004**

We are pleased to announce that the 4rd America telugu sAhitI sadassu will be held in Bridgewater, New Jersey on Saturday & Sunday, October 9-10, 2004 (Columbus day weekend) at the Venkateswara temple auditorium. The Symposium is convened by Vanguri Foundation of America, Inc and will be hosted Telugu Fine Arts Society. Every Telugu literary enthusiast is requested to participate.

The Bridgewater Symposium is being planned with the interests of all the Telugu language-loving people in mind. It will be a forum for Telugu writers, scholars, literary critiques, Telugu software specialists, or even simple literary enthusiasts. Distinguished people who excel in telugu literary world in India are also being invited to participate in the Symposium.

Some of the events planned are sweeya racanA paThanaM, lectures & critiques by well known literary personalities of America, discussions on Telugu creative writing techniques, friendly literary contests with every one's participation, book releases, book fair, etc.

Please plan to attend this unique telugu sAhitI sadassu. For more information please contact any of the following: Janani Krishna (Convenor) Ph: 732.957.0404; Murty Bhavaraju Ph: 908.252.9434; Sreenivasa Rao Kalasapudi Ph: 516.859.3010; Chitten Raju Vanguri Ph: 832.594.9054.

**We solicit your article or an abstract of your talk. Please send it by September 1, 2004 as soft copy to bhavaraju@optonline.net or uppala@telugusudha.com, or mail a hard copy to Murty Bhavaraju, 231 Marcia Way, Bridgewater, NJ 08807.**

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

# DR. VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board Certified Pediatrician and Associate Professor of Pediatrics at UMDNJ

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

*Dedicated & Experienced Associates*
Dr. LOVELY MATHEW,
Dr. SHARADA GOWDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospitals |
| Edison: | John F Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg Regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |


*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and Evening Hours).*
*Sunday: 9 AM - 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian languages*

**Bayshore Ophthalmology, LLC**



**SUREKHA COLLUR, MD, FRCS**
Board certified ophthalmologist
**Fellowship trained in Glaucoma**

**ANTHONY J. MICALE, MD**
**Pediatric eyecare**

**GEORGE KNEISSER, MD**

Comprehensive eye exams
Cataract surgery; small incision, no stitch surgery
Glaucoma surgery
Laser surgery
Eyelid surgery
Diabetic eye exams
Contact lenses
Onsite optical shop

*New Introductory LASIK Offer!!!*

Most insurance plans accepted
Evening hours and Saturdays available
Appointments available at two locations:

721 North Beers Street
Holmdel, NJ 07733
**(732) 264-6464**

620 Shrewsbury Ave
Tinton Falls, NJ 07701
**(732) 842-2288**

**www.bayshoreophthalmology.com**

**Pediatric and Adolescent Care Associates**

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

**Attending Pediatrician at:**
Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

**Professional Service**

**Plan your next trip with us!**

**Best Fares**

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# పాచకకళ--గుభేల్ శాస్త్రి ఉపన్యాసము

నేనీ మధ్య ఒక పనిమీద మన్‌హాటన్ వెళ్ళాను. సాయంత్రందాకా వుండాల్సి రావటంతో మధ్యలో కాస్సేపు సెంట్రల్ పార్క్ లోకి వెళ్ళొద్దామని వెళ్ళాను. దగ్గరలో మనదేశీయులు చాలామంది ఒక గుంపుగా వుండటం చూసి నేనుకూడా దగ్గరకువెళ్ళాను. ఇంతలో ఆ గుంపులోనుంచి ఒక వ్యక్తి చిన్నబల్లమీద ఎక్కినిలబడ్డాడు. ఆరడుగుల విగ్రహం. నల్లగావున్నా నిగనిగలాడే దేహఛ్ఛాయ. కొల్లాయిగుడ్డ కట్టుకున్నాడు. ఒక కొల్లాయి పైన వేసుకున్నాడు. చేతిలో ఒక వంట గరిటె. ఏమైనా, చూట్టానికి చూడాలనిపించే విగ్రహం.అందరినీకూర్చోమని తెలుగులో చెప్పి తెలుగులో మాట్లాడేదా లేక ఆంగ్లంలో మాట్లాడమంటారా అని అడిగాడు. తెలుగులోనే అని అందరూ గట్టిగా అరిచారు. ఆయన చెప్పిన విషయాలనే నేనిక్కడ యథాతథంగా వ్రాస్తున్నాను.

"అయ్యా, నన్ను గుభేల్ శాస్త్రి అంటారు. మాది ఆంధ్రదేశంలో కోనసీమప్రాంతం. అయితే నేను భారతదేశం యావత్తూ తిరిగాను. అన్నిభాషలూ మాట్లాడుతాను. విదేశాలకు రావటం ఇదేప్రథమం. ఇంతమంది తెలుగువారిని చూస్తుంటే నేను న్యూయార్క్ లోవున్నానా లేక నూజివీడులో వున్నానా అనిపిస్తోంది. నేను వచ్చిన ముఖ్య కారణం ఏమంటే, ఇక్కడున్న తెలుగువారికి ఒక ముఖ్య సందేశం అందివ్వాలని వచ్చాను. అయ్యా ఇక్కడున్న తెలుగువారు మనదేశమునుంచి అన్నిరంగాలలోను నిష్ణాతులుగా వచ్చే అతిథులను ఆదరించి ఆశ్రయమిచ్చి వారికితగ్గట్లుగా సన్మానించిపంపుతున్నారు. నాకు తెలిసినంతవరకూ ఒకటేమిటి అన్ని రంగాలవారినీ మీరు ఇంతవరకూ ఒకసారేకాక, వారెప్పుడొస్తే అప్పుడల్లా ఆదరిస్తున్నారు. నిజం చెప్పాలంటే, మీ చేత సన్మానం పొందని స్వామీజీగాని, గురూజీగాని, పితాజీగాని, మాతాజీగాని, ఆ 'జీ ' గాని, ఈ 'శ్రీ ' గాని తెలుగునాట లేరంటే అతిశయోక్తిగాదు. ఆ విషయంలో మీవితరణను ఎంతపొగిడినా తక్కువే. మీ ఈ ఆదరాన్ని ఆసరాగాతీసుకుని పాడిందేపాటరా మళ్ళీ పాడు అన్నట్లుగా వచ్చినవారే మళ్ళీ మళ్ళీ వస్తున్నా మీరుకూడా మళ్ళీమళ్ళీ వచ్చినవారినే ఆర్థికంగా ఆదరిస్తున్నారు. అయితే ఇక్కడున్న మీరు అన్నిరంగాలలోనూ మేరునగధీరులు. అక్కడినుండి వచ్చిన వారి కంటె ఏవిధంగాను తీసిపోరు. అయినా, మనవారులే అని ఆదరిస్తున్నారు. అందుకు మిమ్ములను ఏవిధంగా అభినందించాలో నాకు తెలియదు.

అయ్యా, ప్రమాదో ధీమతామపి అన్నట్లుగా మీరొక విషయాన్ని మాత్రం విస్మరించారు. దాన్నే ఇప్పుడు మీకు తెలియజేస్తాను. ఇంతవరకూ, మీచేత ఆదరింపబడని కళగానీ, కళాకారులుగానీ లేరు. కాని, ఒక కళను మీరు ఇంతవరకూ ఆదరింపకపోవటమేకాదు, ఆ కళను అనుకున్న మాటకూడాలేదు. ఆ కళ వేదకాలమునాటిది. అదేపాచకకళ. దీన్నే ఆర్టాఫ్ కుకింగ్ అని కూడా ఆధునికులు అంటున్నారు. ఆ కళలో ఆరితేరినవారు చాలా అరుదుగా కనుపిస్తారు. యుగానికొకరుగా వున్నట్లు మన పురాణేతిహాసాలవల్ల తెలుస్తోంది. కృతయుగంలో నలుడు, ద్వాపరయుగంలో భీముడు తప్ప మరి ఇంతవరకూ వారితో సమానమైన మహానుభావుడెవరూ ఉద్భవించలేదు. త్రేతాయుగానికి అట్టి వారినిచూసే అవకాశమేలభించలేదు. కాని అట్టి కళనుగానీ, కళాకారుడినిగానీ మీరింతవరకూ ఆదరించలేదు. అదేనాబాధ. ఆవిషయాన్ని మీకు తెలియచెప్పటానికేవచ్చాను. ఇక ఈ కళ యొక్క ప్రాశస్త్యాన్ని గురించి చెబుతాను.

మానవుడికి పుట్టుకతోనే అవసరమయ్యే వాటిలో ఆహారమే ప్రధానము. ఈ విషయంలో ఎవరికీ సందేహం లేదు. దీన్నే వేదం ఇలాచెప్పింది. 'అహరహర్మనుష్యా అశనమిఛ్ఛంతే' అంటే మానవులు ఏపూటకాపూట ఆహారాన్నాశిస్తారు అని. ఇట్టి పాచకకళలోనిష్ణాతులైన పాచకులు ఎటువంటి వారోతెలుసుకోండి. ఇక ఈ కళలో ఆరు భాగాలున్నాయి. వాటినే మనము రుచులంటున్నాము. ఈ ఆరు రుచులూ ఒకదానితో ఒకటి కలిసిమెలిసివుంటాయి. ఏ ఒక్కరుచీ విడిగా మనుగడ సాగించదు. ఈనాడు మనం ఒకరిపొడ ఒకరికి గిట్టకుండా అన్యోన్య వైరివిధానంతో అలమటిస్తున్నాము. అన్యోన్య సహ జీవనవిధానం పాచకకళ మనకు చేసిన మహత్తర బోధన. ఇప్పుడు తెలిసిందా పాచకకళయొక్క ఉత్కృష్టత? సాహిత్యంలో నవరసాలున్నాయి. కాని ఒకరసానికీ ఇంకొరసానికి పొంతనలేదు. అంతేకాదు. పచ్చిగడ్డివేస్తే భగ్గుమంటుంది. శాంతరసానికి రౌద్రరసానికి వున్న సఖ్యత మీకు తెలియనిదికాదుకదా! అన్యోన్య వైర భావంప్రధానంగాకల సాహిత్యపోషకులనాదరించిన మీరు అన్యోన్యసహ జీవన విధానాన్ని బోధించిన పాచకకళను గుర్తించ లేదనేబాధేతప్ప సాహిత్యకళకు నేను విరోధినిగాను.

మాపూర్వీకులంతా వేద, శాస్త్ర, సంగీత, సాహిత్యాలలో బహుముఖ ప్రజ్ఞాశాలురులు. అయితే నాపూర్వ జన్మసుకృతంవల్ల నేను మాత్రం పాచక కళలో ప్రావీణ్యత సంపాదించాను. పూవు పుట్టగనే పరిమళించునట్లు నా పాచకకళాప్రవేశం నా అన్నప్రాశననాడే బహిర్గతమైనదట. అన్నప్రాశననాడు నాకున్న ఉత్సాహము, అభినివేశనము, అక్షరాభ్యాసమునాడు ఆవగింజంతైనా అగుపడలేదని మానాయనమ్మ నన్నెప్పుడూ అభినందిస్తుండేది. నేను పాచకేతరకళలకు విరోధిని కాను అని చెప్పటానికే ఈ ప్రసంగం చేశాను తప్ప వేరేకాదు.

ఇక పోతే, నేనీ మధ్య ఈ దేశంలోనే ఒక సాహిత్య సభజరుగుతుంటే వెళ్ళాను. కవిగారు కవిత్వం చెబుతున్నారు. శ్రోతలందరూ తన్మయత్వంలో 'ఆహా ' 'ఓహో ' అంటుండగా ఒకాయన లేచి నిలబడి ' చకోరపక్షులలాంటి మాకు మీ కవిత్వమనే సోమకిరణప్రసారముచేత కడుపునిండింది ' అనిచెప్పికూర్చున్నాడు. ఇక ఆపూట అశనప్రాప్తి లేదనుకుని నేను నిట్టూరుస్తుండగానే ఒక గంట మోగింది. అందరూలేచి భోజనశాలవైపు పరిగెత్తారు. కవిత్వంతో కడుపునిండినాయన భోజనశాలలోని వరుసలో ముందునుంచుని కనుపించాడు. చూశారా! ఆకలేసిన వ్యక్తి ఆంధ్రా భోజనశాలలోనికి పరుగులిడునుకాని ఆంధ్ర గ్రంథాలయము లోనికి నెట్టిననూ పోగలడా? ఇప్పుడు తెలిసినదా పాచకకళలోని ఔన్నత్యము? అయ్యా, ఈకళను నేర్వటం అంత తేలికగాదు. స్త్రీలు మాత్రమే వంటింటి ఆడ పడుచులని మన భావన. ఇది కేవలం భ్రమ. వారిమీది న్యూనతాభావన. వివాహమైన తరువాత, వంటకు కావలసిన వస్తువులను అందివ్వటమే భార్య బాధ్యత. పచనం చేయటం భర్త బాధ్యత. ఇది మన మహర్షుల వాక్కు గాని నాసొంత వాక్యంగాదు. ఇది వైదికానుశాసనం. నల, భీమ పాకమని మనం చెప్పుకునే మాట దీన్ని సమర్థించటంలేదా? ఇంతకష్టమైన పనినిచ్చి స్త్రీలను బాధించటం అవైదికమని ఈ పాచకకళను మగవారికి అప్పగించిన వైదిక నాగరికతను ఎలా అభినందించాలో ఆలోచించండి. అయ్యా, ఇట్టి ఈకళను మీరు ఏవిధంగానూ గుర్తించలేదు. ప్రతిరోజు ఆరగించే ఆహారానికి ఆధారభూతమైన కళను అగౌరవపరచుట ... అయ్యో! అవమానముకాదా? మనం తినేపదార్థాలరుచులు ఎలావుండాలో వాటిని ఎలాతయారుచెయ్యాలో నిమంత్రించే ఈ కళని ఇప్పటికైనా ఆదరించండి. తద్వారా మీరూగుర్తింపుపొందండి.

సరైన పాచకుడు చేసిన పదార్థాలను మీరు సేవించినపుడు స్వర్గానికి బెత్తెడు దూరంలో వుండరా? సిద్ధహస్తుడైన పాచకుని చేతితోమామిడికాయపప్పులో పెట్టిన తిరగమూత పరిమళగంధం విజయవాడనుండి విశాఖపట్నం దాకా వ్యాపించదా?

అయ్యా, పొరపాటు చెయ్యటం పొరపాటుకాదు, దాన్ని దిద్దుకోవటంలోనే మానవుని మేధస్సు ఉపయోగపడాలి. ఇంతవరకూ మీరు ఆదరించని ఈపాచకకళను ఇకనైనా ఆదరించండి. ఏ పాచకుడినైనా ఆహ్వానించి, ఆదరించి సన్మానించండి. ధనం ప్రధానంగాదు. తినటానికి బ్రతకడంలేదు. బ్రతకటానికి తింటున్నాం. ఆహా!ఎంత చక్కని మాట! బ్రతుకుకు ఆధారభూతమైన కళ!

ఇంకోచిన్నమాట. ఈకళలో నాకున్న ప్రావీణ్యాన్ని దృష్టిలోపెట్టుకుని, ఈకళకు ఇతోధిక సేవ చేయాలనే తలంపుతో, అంతర్జాతీయ పాచకకళాశిక్షణ కేంద్రాన్ని న్యూయార్క్ లోను, అఖిలాంధ్రదేశీయ పాచక కళాశాలను విజయవాడలోను స్థాపించాలని సంకల్పించాను. దానికి మీ వంతు సహాయం చెయ్యండి. విరాళాల తారతమ్యాలను దృష్టిలోపెట్టుకుని, దాతలకు తగ్గట్లుగా వారు మన దేశానికి వచ్చినప్పుడు ఉచిత భోజన సౌకర్యం కలిగేట్లు ఏర్పాటు చేస్తాము."

ఇంతలో అనుమతిలేని ఈ సమావేశాన్ని పసిగట్టిన నగర రక్షక భటులు అక్కడికిరావటంతోనే ఎక్కడివారక్కడ చల్లగాజారుకున్నారు. పాపం గుభేల్ శాస్త్రి గారు కూడా ఎటో వెళ్ళిపోయారు. నా పని గుర్తుకొచ్చి నేనుకూడా నిష్క్రమించాను. గుభేల్ శాస్త్రి గారు చెప్పిన మాటల్లో ఏదో లోతైన అర్థం వుందనిపించి నేను ఈవిషయం మీకునివేదిస్తున్నాను. విజ్ఞులు విశ్లేషించుదురుగాక.

\- చలపతి శర్మ, న్యూయార్క్

# కారు కూతలు (2) -- పరమార్థమింతేనోయీ

కృష్ణ కిషోర్ ధారా, Parlin, NJ.

"తెలుగక్షరాలకి బొడ్డులో చుక్కెక్కడ పెట్టాలో తెలియని బడుద్ధాయిలకి చదువులెందుకనేవారు మా మాష్టారుగారు. అర్ధశాస్త్రానికి అర్ధశాస్త్రం అంటామని ఆయిన బాధ. అర్థానికి ఆర్ధానికి తెలుగులో తేడా తెలియకపోతేనే బాధపడే ఆయనకి జీవితానికి అర్థం (meaning) మరిచిపోయి అర్థం (money) కోసమో ప్రాకులాడుతున్నామని తెలిస్తె పాపం ఇంకెంత క్షోభ పడేవారో. ఏంతో సాధించి వానప్రస్తావస్తలో వా జీవితానికి అర్థమింతేనా అని అత్మావలోకనం చేసుకునే రోజులు వోయి ఎంత సంపాదించినా ఈ జీవితానికి అర్థమింతెనా అనే రోజులొచ్చి చాల కాలమైంది. చుక్కెక్కడ పెట్టాలో, కొమ్మెక్కడ పెట్టాలో శ్రమపడి నేర్చుకుంటె ఎన్ని మార్కులు నేర్చుకోకపోతె ఎన్ని మార్కులు, అది నేర్పేవారికి ఎంత డబ్బివాలి, ఎంత డబ్బు పెడితె ఎంత లాభమనే తెలిక సూత్రాలతో సాగిపోతోంది చదువుల వ్యాపారం. అర్థముంటె ఆరు సముద్రాలు ఆవలనున్న అంటార్కటింకా ఎస్కిమో భాష అక్షరము తప్పు లేకుండా అవలీలగా అవపోసన పట్టెయ్యలేము? అంతచెయ్యకపోయినా దాంట్లో సగం దూరం వచ్చినవాళ్ళమే కదా మనమందరం. తెలుగక్షరాలికి చుక్కలెక్కడ పెట్టాలో అర్థం కాక కాదు దానిలో అర్థం (డబ్బు) లేక మాలాంటి సదరు బడుద్ధాయిలు నేర్చుకోలేకపోతున్నారు" అని మొదలు పెట్టి ఇలా కొనసాగించాడు మురళి.

"సంస్కృతం కాస్తో కూస్తో తెలిసుంటె ధారాళంగా రెండు విసర్గలు తగిలించి :క్లుప్తంగా చెప్పి ఆర్యోక్తి అనేవాడని. తెలియదు కనుక తెలుగులో చెప్తాను. డబ్బుదెముందండీ

సిరి తా వచ్చిన వచ్చును
సలలితముగ నారికేళ్ళ సలిలము భంగిన్,
సిరి దా( బోయిన బోవును
కరి మ్రింగిన వెలగ పండు కరణిని సుమతీ!

అని సుమతీకారున్ని ఉదహరించి మరి చెప్తారు. సుమతకారుడు ఎందుకు చెప్పాడో తెలియదుగాని ఈ నీతి సూత్రాలు వల్లించె చాలా మందికి (ప్రక్కవాడిదైతె) డబ్బుదెముందండి, (ప్రక్కవాడిదైతె) నడమంత్రపు సిరియని, మనది అమ్మ్యామ్యా బాపతు డబ్బైనా కష్టార్జితం ప్రక్కవాడిదైతె ఎలాంటిదైనా అది దొంగసొమ్ము. అసలు ఎదుట వాడి డబ్బు మీద గౌరవం లెదు. డాలర్లలో సంపాదిస్తే అసలు లేదు.

అమెరికా వస్తే గోంగూర, తోటకూర, కరివేపాకుల్లాగా బరబరా చిగ్గర్లతో సహా చీల్చేసుకునే డాలరు చెట్లుంటాయని అభిప్రాయం లేకపోయినా, దాదాపుగా అలాంటి అభిప్రాయమే ఉంది చాలా మందికి. ఇదో పెద్ద మైదానం లాంటి దేశమని ఇక్కడ అడుగు పెట్టడమేమిటి ఓ లుంగీలాంటిది ఏగగట్టి, సర్లెండీ లుంగీ కాకపోతే లీవైస్, డాలరాకులు ఏరుకోవటమే పని అని, రాత్రుల్లేమో ఆ ఏరిన డాలరాకులను లెక్కపెట్టుకోని, యాబై ఏక్కమో అప్పుడు ఏంత విలువుంటే ఆ సంఖ్యతో గుణించుకోవటమే సదరు ప్రవాసాంధ్రుడి (ప్రవాసభారతీయుడి) దినచర్య అని అనుకుంటారు.

సరే ఈ మైదానపు బరిలో దిగి గబగబా ఆకులు గోను సంచిల్లోకి ఏత్తినవాళ్ళో లేక బరిలోకి ఓ పదిమందిని దింపి వారేరుకున్న దాంట్లో కొంతశాతం తీసుకోని భాగ్యవంతులు అయినవాళ్ళో లేకపోలేదు. కాని వారి శాతం చాలా తక్కువ. ఏరిన వాటిలో ఆదాయపు పన్ను, కారు లోనుకి, ఇంటి మోర్టగేజ్ కి, పిల్లల ఖర్చులకి కట్టగా ఇంటికో గుప్పెడు మాత్రమే తెచ్చుకునే వారి సంఖ్య ఏక్కువ. తెచ్చుకున్న గుప్పెట్ని కొండంత కాకపోయినా ఓ మోస్తరు మూటంత చెసెలోపల కరిగే వయస్సు, తరిగే ఓపిక, పెరిగే అవసరాలు, స్వదేశాన కనుమరుగయే అనుబంధాలు ఆ మూటకి కట్టిన పన్నులాగా మిగిలిపోతాయి. ఈ జీవితపు పన్ను పెరగకుండా సమాయానికి ఆ మూట జాగర్తగా ఇండియా వెళ్ళి విప్పెవాళ్ళ సంఖ్య నాకు తెలిసి చాలా తక్కువ. ఏది ఏమయినా ఆ సంపాదనపై సగటు ఆంధ్రునకు, ఆంధ్రదేశంలో, గౌరవంలేదు, అవగాహన అంతకన్నా లేదు.

ఈ ప్రవాస సంపాదన మీద గౌరవం లేనిది ఇండియాలో ఉన్నవారికే కాదు, అమెరికాలో ఉన్నవారికి కుడా. ఇందులో మళ్ళీ రెండు రకాలు. మెదటది, అమెరికాలో పలు దశాబ్దాలుగా స్థిరపడిపోయినవారు సాఫ్టవెర్ ఒరవడిలో కొట్టుకొచ్చిన వారెదో షెడ్డులో సాఫ్టవేర్ నేర్చుకోని వచ్చి తేరగా డాలర్లు సంపాదిస్తున్నారని, తాము ఈ దేశం వచ్చినప్పుడు ఏన్నో ఏళ్లు శ్రమపడితేనే గాని ఆ స్థాయికి రాలేదని ఆభిప్రాయ పడుతుంటారు. పైగా ఈ కుర్రకారు ఇంత సంపాదిస్తూ పాతిక డాలర్లు పెట్టి కర్ణాటక సంగీత కచ్చేరిలకు ఏందుకు రాలేరో వీరికి అంతు పట్టదు. కర్ణాటక సంగీతం ఆర్థంకాని మాట అటుంచి, సాఫ్టవేర్ ఉద్యోగమంటే భవిష్యత్తులో రాబోయే వాననూహించి సాగుచేయడం లాంటిదని గ్రహించినవాడికి పాతిక డాలర్లు కచ్చేరి మీద ఖర్చే కదా.

ఇక ఈ సాఫ్టవేర్ ఉద్యోగస్తులకి, తమకంటె ముందు వచ్చిన తరానికి డబ్బు కూడబెట్టటం తప్ప వేరే పని లేదని, ఇన్నేళ్లలో ఏంతకూడబెట్టి ఉంటారో లెక్కలు వేస్తూంటారు. వారి పడిన శ్రమ, కష్టం ఈ కుర్రకారుకి ఆర్థం కాదు. ఇక్కడ, అంటే అమెరికాలో కాస్త తలనెరిస్తేనో లేక డాక్టర్లనో తెలిస్తే వారు భాగ్యవంతులని అపోహ.

ఇండియాకి పర్యాటనకు వెళ్లినప్పుడు తమరు ఏక్కడుంటారు అని అడిగితే ఏ సామర్లకోటలోనో, సింగరేణిలోనో ఉంటానని చెబితే, విడేదో గానుగాడించుకుంటాడనో లేక బొగ్గలమ్ముకంటాడనో అనుకుంటారు, అలాగే అమెరికాలో డాక్టర్లమని చెప్పకపోతే ఏ గొడవా ఉండదు. అప్పుడు మీ సంపాదన మీద, మీ ఖర్చుల మీద ఎవరి గొడవా ఉండదు." నీ ప్రతివాదన ఏమిటన్నట్లు ప్రసాదు కేసి చూసాడు మురళి.

కారుసీటు బెల్ట్ నొకసారి సర్దుకొని ప్రసాద్ ఇలా చెప్పాడు. “ఇండియాలో అమెరికా సంపాదన మీద గౌరవం లేని మాట నిజమే. ఈ అభిప్రాయం కలగటానికి కారణం పైన ఉదహరించిన గుప్పెడు బరిగాళ్ళు. ఈ గుప్పెడు బరిగాళ్లు, అమెరికాలో కనిష్టంగా బ్రతికి, డబ్బుని యాబై రెట్లు చేసి వారి స్వదేశ పర్యటనలలో వాటిని విప్పుతారు. అంతకు ముందు దాకా కాణీ సంపాదించక, అమెరికా వెళ్ళి రాగానే, వీరి దర్జా విలాసాన్ని చూసి, పాలవాడు ‘అమెరికాలో ఓ రెండు బర్రెలుంటె చూడండి సార్, పాలు పితికి డాలర్లు బరికెస్తా’నంటే ఆశ్చర్యమేముంది. ఇది నెలరోజుల దర్జా అని తెలియదు కదా పాపం. ఇండియా పర్యటన అనగానే సదరు నరఐకి భావ ట్రాన్స్ప్లాంటేషన్ జరుగుతుంది. నేపాళమాంత్రికుడి విమానం లాంటి మలేశయా ఏయరలైన్సులోంచి దిగగానే వీరి పరకాయప్రవేశం మోదలవుతుంది. ఇక్కడ పావలా తగ్గితే పదిమైళ్ళు వెళ్లి గ్యాసు కొట్టించుకుంటారు, ఆక్కడ ప్రక్కవీధికి వెళ్లటానికి చికాకు పడతారు. ఇక్కడ పదిమందినైనా రైడ్ కోసం ప్రాధేయపడతారుగాని, ఇండియాలో taxiలు తప్పితే ఏక్కరు. ఇక్కడ సేల్ కోసం తిరగని కొట్టుండదు, అక్కడ బేరమాడడానికి అప్రతిష్ఠ. ఇక్కడ మహాలోభి, ఆక్కడ మహాభోగి. అమెరికాలో రోత పుట్టు పెన్నిప్రాకులాట ఇండియాలో మహాదాతను బోలు డాబులు. ఈ నెలరాజులు, నెలరోజుల ఇండియా పర్యటనవ్వగానే, ఖర్చుల లేక్కలు వేసుకోని, కనపడ్డవాడి దగ్గరకల్లా వెళ్ళి, ఇండియాలో ఎంత డబ్బు సరిపోదని, పైగా అక్కడ, ఇక్కడ కంటే ఏక్కువ ఖర్చు పెడుతూ అంతకంటే ఏక్కువ సంపాదిస్తున్నారని చెపుతారు. అలా వచ్చిన తర్వాత ఓ నెలరోజుల పాటు వీరికి అదే గొడవ. వీరి కష్టం ఇండియాలో చెప్పకొని, పరకాయప్రవేశాలు మానేస్తే కాస్త గౌరవం మిగులుతుందేమో.

సరే ఇక్కడ ప్రవాసాంధ్రులలో అవగాహనలోపాలకి ముఖ్యకారణం తరాంతరాలు. ముందుతరంవారి సాహిత్య, సంగీత, రాజకీయ, సాంస్కృతిక సభలు సాఫ్టవేర్ తరంవారికి పట్టవు. వీరి (సాఫ్టవేర్ తరంవారి) సినిమాలు, పాటలు వారికి అక్కరలేదు. చిరంజీవి అంటే దీవననుకునేవారొకురు సినీదైవమనుకునేవారొకరు. మంగళమంటే అయ్యో కచ్చేరి అప్పుడే అయిపోయిందా అనుకునేవారొకరు, అదేదో అరవ పేరనుకునేవారొకరు. చేతివెన్న ముద్దంటే మధుర స్మృతులొకరికి, అ క్రొత్త సినిమా చూడాలన్న తలపొకరికి. యతిరాజుని కొలిచేవారొకరు, ఇళయరాజుని ఆరాధించేవారొకరు. అరగంట ఆలాపిస్తె గాని సంగీతం కాదొకరికి, పదిసెకన్లకొక క్రొత్త వాయిద్యం వినపడితేగాని మ్యూజిక్ కాదొకరికి. ఇన్ని అంతరాలతో ఒకరినొకరు అర్థం చేసుకోవడం, పైగా ఒకరి కష్టార్జితాన్ని ఒకరు అర్థంచేసుకోని గౌరవించటం ఎంత కష్టం. అది సమసిపోవాలంటే అందరి కృషి అవసరం.”

ప్రసాదు చెప్పిన మాటలని తానొప్పకున్నట్లు తలనూపి “చివరగా ‘చాలునంటే ఇంచుకంత చాలును, చాలకున్న లోకమెల్ల చాలదు’ అనుకుంటే ఏ గొడవా ఉండదు. అర్థం (డబ్బు) లేకున్న నా మనగడకర్థం లేదనుకునే వారికి కనీసం ప్రక్కవాడి సంపాదన మీద గౌరవము, వారు పడిన శ్రమ మీద గౌరవం ఉంటె చాల”ని ముగించాడు మురళి.

---

అకస్మాత్తుగా వేకువ జామున
చల్లగాలి స్పర్శకు మేల్కొంటె
ఎదురుగా వేగుచుక్క
నీ జ్ఞాపకంలా!!

-లహరి

రఘునాథుని స్మృతి

---------------------

సంగీత సాహిత్య సమ్మేళనంబు
వంగడంబుకు దాను వన్నె దెచ్చేను
అఘమన్నదెరుగని రఘునాథుడతడు
అగుపించడీనాడు అవనిపై నెచట
అరువదైనానిండకరిగేను దివికి
ధరపైన నందరన్ తపియింప జేసి
మనిషి పోయెను గాని మరచిపోలేము
మనసందు నిలిచేటి మహనీయుడతడు
సరసభాషణ నొప్పు చతురుడై వెలిగె
సాహితీ ప్రియుడైన సజ్జనుండాయె
కరుణనిండిన గుండె కలవాడు, నిజము.
తిరుగులేనిది పల్కు, తెల్లనౌ మనసు
కళలన్న మక్కువ, విలువైన మాట
అతులితమ్మగు ప్రజ్ఞ, అలరించు నవ్వు
తెలుగుపల్కులనెప్డు తీయగా బలికి
తెలుగు జ్యోతిని దెచ్చి దీప్తింపజేసి
ఆంధ్రులందరికాతడాదర్శమయ్యె.
దేశదేశాలన్ని తిరిగి జూచేను
వ్రాసె కైతలనెన్నొ రంజించు రీతి
వాసికెక్కినవాడు భారతీ సుతుడు
గాసినీయనివాడు కటువుగా బలికి
చేసినట్టిది మంచి చెప్పుకోలేదు
పల్లవించినయట్లు భాషతో నెడద
తల్లి భారతి గొల్చి తరియించెనతడు.
కులమంత మెచ్చేటి కొమరుండు అనుచు
గురుతించి సేవయున్ గుణగణాలన్ని
తెలుపగా భావమ్ము తీయగా బలికి
పలుకమ్మ ప్రేమతో పద్యమ్ము రాల్చె.
ప్రభకందజేయంగ పట్టినే బంపె..
సుప్రభ

7-10-2004
2:28 PM

## Good Bye Indira!



We regret to inform you the demise of one of our well wishers of TFAS, Mrs. Indira Kolli on June 4, 2004. Our condolences to Murali who was a past Treasurer of TFAS, son Prakash, and daughter Aparna.

Indira Kolli was a Life Member and supporter of TFAS since it was formed in 1984. She served on the Editorial Committee of Telugu Jyothi. Her help in the preparation of the cultural exhibit "thara-tharaala Telugu charitra" during 1990-1993 period was remarkable. The exhibit was shown at TFAS functions and TANA conferences in Atlanta and New York.

Indira (Nagireddi) Kolli was born in Rajamundhry to Doctor N.V.R. Gandhi and Prakasamma. She was educated at Veerasalingam High School and the Government Arts College. Later she attended Andhra University and received a M.Sc in Geology. She was the first female student to study Geology at Andhra University. Indira was always interested in the fine arts and literature specifically Telugu literature and classical Indian dance. As a youngster she participated in art competitions and won various awards for her paintings.

After her marriage to Murali Kolli in 1968, Indira immigrated to the United States. After staying home taking care of the children when they were young, Indira returned to school, got a computer science degree, and worked as a computer programmer. Her interest in literature remained strong and she started to write poetry in Telugu. Her poetry reflected her thoughts on various social injustices and issues. Indira's poetry was published in a book form titled "Jeevitha konaalu" with the initiative of the renowned writer Mrs. K. Ramalakshmi. Indira also published in Telugu Jyothi and Telusa magazines and left behind a large collection of unpublished manuscripts.

Indira also developed an interest in martial arts and in mid-90s began to learn Tae-Kwan-Do, a Korean martial art. She attained the level of a second -degree black belt. She also taught Tae-Kwan-Do and spent time researching and demonstrating the similarities between martial art postures and Bharathanatyam postures.

**– Bharati Bhavaraju**

డియర్ ఇందిర,

కను తెరిస్తే జననం. కను మూస్తే మరణం. జనన మరణాలకి మధ్య కాలమే జీవితం. డియర్ ఇందిరా, నువ్వింత త్వరగా జీవితాన్ని క్షణికంగా భావించి మా కళ్ళకు దూరంగా జరిగి పోతావని వూహించలేదు సుమా ! నిజంగా వూహించ లేక పోయాను.

నీతో గడిపిన కొద్దిరోజులు చాలా చాలా విలువైనవి సుమా. ఇది గ్రహించి నీకు చెప్పాలని వుంది. కానీ ఏంలాభం? మనిషి చేయాలనుకున్న దాన్ని అనుకోగానే చేయాలి సుమా, లేకపోతే, చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం అవుతుందని మాకు చెప్పాలనుకున్నావు కాబోలు అవునా? మితులు సహితం నగ్న సత్యాలు ఆలస్యంగా గ్రహిస్తారని నవ్వుకుంటూ ఉండి వుంటావు అవునా!

నీతో నా పరిచయం తక్కువకానీ అది చాలా విలువైనది, అమూల్యమైనది, మాసిపోనిది, వన్నె చెదరనిది. ఇవన్నీ నేను ఇప్పుడు తెలుసుకున్నాను సుమా! ఇదే నిజంగా చేతులు కాలాక ఆకుల కోసం వెతకడం, అంటే. సారీ నేను నీకు ఎన్నో ఎన్నెన్నో చెప్పాలనుకున్నా. ఎన్నెన్నో చర్చించాలను కున్నాను, ఏంలాభం 'జీర్ణమంగే సుభాషితం' అంటే ఇదే కదూ.

అన్నిటా నీ కుతూహలం, అన్నీ నీ మెరిసే కళ్ళతో తాగేయాలన్న నీ ఆశయాలు అన్నీ చిరు నవ్వుతో వింటూ రికార్డు చేసుకుంటూన్న నీ మేధస్సు. ఇవన్నీ ఎందుకంత త్వరగా ముగించి మూసి వేశావెందుకు? నీకు నేర్చుకుందుకూ, నేర్చుకున్నది ఆస్వాదించడానికీ ఆనందించడానికీ కూడా విసుగనిపించిందా? ఇందిరా, కొంచెమే అయినా ఎంత మంచి కవితలు రాశావు. కథలు రాశావు. వాటిలోంచి నీ ఆశయాలు, ఆశలూ నీటి కింద చంద్ర కిరణాల లాగ ఎలా ప్రతిబింబింప చేశావు. సారీ ఇందిరా, చేయవలసినది , చేద్దామనుకున్నదానికీ తొందర పడాలి కానీ, ఇక నాకు పని అయిపోయిందంటూ ఇలా మాకు శాశ్వతంగా మాకు దూరం అయిపోవడం న్యాయంగా వుందా? నీకు న్యాయం అనిపించిందా చెప్పు.

నాకు ఇక్కడికి రావడానికి నా కూతురెంత కారణమో నీలాంటి మనసుకు నచ్చిన కూతురు కూడ కారణం అని ఎందుకు గ్రహించలేదు. ఈ ఆత్మీయురాలి హృదయాన్ని నిజంగా నువ్వెంతగా గాయ పరిచావో ఇలా నిష్క్రమించి, నీకు తెలుయదు. --కె.రా. (కె.రామలక్ష్మి)

# రమ్య కవితామాధురి

## దీపం

వేలపూలమాలలమధ్య, వెలుగుతున్నదొక దీపం
మంచువంటి తెల్లనిమనసుల చమురుతోటి ఒక దీపం
చేరువకోరి చెలిమి చనువుతో ఒక దీపం
అణువు అణువున అలుముకున్న అనురాగంతో ఒక దీపం
మరల మరల మనసును దోచే మమతాంజలులతో ఒక దీపం

## భవితవ్యం

హరిచందనపు తొలిపరిమళం
హృదయసీమలలో తేలియాడుతూ
మంద మృదు మధురనాదం
మదివీణ తీవెలపై కదిలియాడుతూ
తొలివెలుగుల నులివెచ్చని బింబం
మానసాకాశంలో ఉదయించుతూ
చిరు ఆశలమరుమువ్వల రవళి
పాదాల పసిమి పారాణిదిద్దుతూ
ఊహల అలలపై ఉయాలలూగె భవితవ్యం.

## ఎక్కడ ?

నిన్నవిరిసిన సుమ సమూహాలేవోయి
కనులుతెరచిన కలువ జిలుగులేవోయి
కాంతులొసగిన మహా మనీషుని
స్నేహరవళులలోను చిందిన
ఉత్తేజవాహినీ వరవడెక్కడ?

## వేరయా

తప్పు ఒప్పులు రెండు ఒక్కపోలికనుండు
తెలియతెలియ తీరుతెన్నెలు తేలు.
మనుషులందు మంచిమనసులు వేరయా
విశ్వమంత వివిధ వన్నెల కలయిక కదా!

## కారుచీకటి

కారుచీకటీ! ఎందుకు నీకింత కోపం
నా చిన్ని ఒంటరి చిన్నరి దివ్వె
నిన్నుచూసి ఎంతగా భయపడుతోందో
నీకేదీ కారుణ్యం?
నా హృదయపు టడుగునే కుంది చేసి
ఊహల ఊపిరినే చమురుపోసి
నా చిరు ఆశలతో ఈ చిన్నరి దివ్వెను
ఎంత్రశమతో వెలిగించానో!
ఈ నిశీధివీధులలో ఎంతో ఆలస్యంగా
వెలిగించాను ఈ చిన్నారి దివ్వెను
నీ విశ్వరూపం అంతా ఇక్కడేనా?
గగనవీధులలోకి పారిపోరాదూ!
నక్షత్రసీమలలో గ్రహాల నడుమ
ఎక్కడ చూసినా నువ్వే
కనీసం నా దివ్వె ఆఖరి ఆశాకిరణాలనైనా
భవితవ్యాన్ని సోకనివ్వవూ!
వాస్తవాన్ని చూడనివ్వవూ! - రమ్య

## అలా చెప్ప బడింది - 2

కొండల్ని రాళ్ళుగ,
రాళ్ళని దేవుళ్ళుగ,
మలచిన మహర్షి, శిల్పి
చెక్కుతున్నాడు -
కాలిక్రింద నొక్కి పెట్టిన రాయిని
కండ్లకద్దుకొని,
తానూ రాయీ, ఒకటై -
ఒకటి సజీవం, మరొకటి నిర్జీవం
నిద్రిస్తున్న రాయిలో,
తన ఊహల్ని, ఊపిరితో నింపుతూ -
పాదం తగిలి, నిద్రనుండి తేరుకున్న,
"అహల్య"ను గుర్తుకు తెచ్చుకొని
తానే రాముడనుకుంటాడు -
రాయికి ప్రాణం పోస్తాడు.
భగవంతునికే ప్రతిసృష్టినిచ్చే
పరమ పురుషుడతడే.
కోలాహలం, కోకొల్లల జన సందోహం.
పూజలు పునస్కారాలు -
ధూపదీప నైవేద్యాలు -
బాజా భజంత్రీలు -
ఓంకార నాదాలు.
ఏమిటి ఈ వైపరీత్యం?
నిద్రించే దేవుళ్ళే లేపాలని ప్రయత్నాలు??
పవళించిన పరమాత్ముడు,
మగతలో, మూతపడిన కండ్లతో

- పద్మశ్రీ డా. ఎస్. వీ. రామారావు, చికాగో



# తెలుగీకరణ - తేట తెలుగు

అట్లాంటలో 2000 సంవత్సరంలో జరిగిన ATA ఆరవ మహాసభలో డాక్టర్ సి.నారాయణరెడ్డిగారు తెలుగు భాష 75 శాతం సంస్కృత భాష పదాలను జీర్ణం చేసుకున్నది అని చెప్పారు. మాజీ ప్రధాన మంత్రి పి.వి.నరసింహారావుగారు అదేమాట అన్నారు. తెలుగు భాష 75 శాతం సంస్కృత పదాలతో అజీర్ణమై ఆయాస పడుతుంది అని వేదిక ఎక్కి అరవాలనిపించింది. తెలుగు ద్రవిడ భాష. సింధూ లోయ నాగరికతలో మాట్లాడిన 'ప్రోటొద్రవిడియన్' (Proto-Dravidian) భాషలో నుంచి పుట్టిన భాష. సంస్కృతం ఇండో యూరోపియన్ భాష కుటుంబానికి చెందింది. మూడువేల సంవత్సరాల క్రితం ఆర్యులు మన దేశానికి తీసుకువచ్చిన భాష. పదివేల సంవత్సరాల క్రితం ఇండో యూరోపియన్ భాష మాట్లాడేవారు టర్కీ దేశ ప్రాంతంలో నివసించేవారని చరిత్రకారులు చెపుతారు.

సంస్కృతం, ఇంగ్లీష్, జర్మన్, లాటిన్, అరబిక్ మొదలగు భాషలు ఇండో యూరోపియన్ కుటుంబానికి చెందినవి. తెలుగు, తమిళం, కన్నడ, మళయాళం, బ్రహి, ద్రవిడ కుటుంబానికి చెందినవి.

ద్రవిడ భాషలకు ఇండో యూరోపియన్ భాషలకు వున్న కొన్ని భేదాలను పరిశీలిద్దాం.

సంస్కృతం లాంటి ఇండో యూరోపియన్ భాషలలో హల్లులు (consonants) స్వచ్ఛం. ఉదాహరణకు ఇంగ్లీష్‌లో హల్లులు k (క్), g(గ్). ద్రవిడ భాషలో హల్లులు అచ్చుల (vowels) తో కలిసివుంటాయి. తెలుగులోకి క=క్+అ, గ=గ్+అ. అచ్చులతో ఇమిడియున్న భాష కావున తెలుగును అజంతా భాష అని అంటారు.

ఇండో యూరోపియన్ భాష పదాలలో మూలం (root) ఏర్పడటానికి రెండు లేక ఎక్కువ హల్లులు మిళితం (contract) అవుతాయి. ఇంగ్లీష్ పదం 'street' లో 'స్, ట్, ర్' మూడు హల్లులు మిళితమై మూలం ఏర్పడింది. అలాగే సంస్కృత పదం 'స్త్రీ'లో 'స్, త్, ర్' మూడు హల్లులు మిళితమయ్యాయి. ఈ పద్ధతి అన్ని ఇండో యూరోపియన్ భాషలలో కనిపించే సహజ గుణం. ఈ గుణం ద్రవిడ భాషలలో కనిపించదు. ద్రవిడ భాషలలో రెండు హల్లులు మిళితం అయినప్పుడు, ఒకే (same) హల్లు అయితే తప్ప అవి కలవవు. ఉదాహరణకు 'అమ్మ' అన్న పదంలో 'మ'కు 'మ' వత్తు. ముప్ఫై శాతం తెలుగు (ద్రవిడ) భాష పదాలలో ఈ గుణం కనిపిస్తుంది. ఈ చిన్న పరీక్షతో ప్రతి పదం మూలం సంస్కృతమా? తెలుగా? అని సులభంగా చెప్పవచ్చు. ఉదాహరణకు 'గ్రామం', 'అగ్ని' సంస్కృత పదాలు, 'పల్లె', 'నిప్పు' తెలుగు పదాలు.

తెలుగులో ఆది కవి నన్నయ అని చెప్పుకుంటాం. ఆయన సంస్కృత మహాభారతాన్ని 1024 A.D. లో తెలుగులోకి అనువాదం చేశాడు. తమిళ భాషలో 2000 సంవత్సరాలకు పూర్వం రాసిన గ్రంథాలు ఉన్నాయి. తిరువల్లూవర్ 'తిరుక్కురాల్' అన్నతమిళ గ్రంథాన్ని 100 B.C.లో రాసాడు. వంద మైళ్ల దూరంలో వున్న తమిళులతో పోల్చి చూస్తే, మనం వెయ్యి సంవత్సరాలు వెనుకకు ఉన్నాం. దీనికి కారణమేమి? క్రీస్తు పూర్వం 2వ శతాబ్దం నుండి క్రీస్తు తరువాత 7వ శతాబ్దం వరకు, బౌద్ధ రాజులు తెలుగు ప్రాంతాన్ని పరిపాలించారు. వీరిలో ముఖ్యులు శాలివాహనులు, విష్ణుకుండిణులు. వీళ్లు పాల భాషను రాజభాషగా పోషించారు. బౌద్ధ గురువులు ప్రజలకు పాలి భాష రాదని తెలిసి, తెలుగులోనే బౌద్ధ కథలు చెపితే ప్రజలకు జ్ఞానోదయం కలుగుతుందని తెలుగు భాషను పోషణ చేసారు. ఆ సమయంలో తెలుగులో వచ్చిన గ్రంథాలన్నీ బౌద్ధమతం గురించినవే. 7వ శతాబ్దంలో హిందూ రివైవలిజం (Revivalism) జరిగిన సందర్భంలో బౌద్ధ, జైన గ్రంథాలను నాశనం చేసారు. అందుకే తెలుగు, కన్నడ భాషలలో ఆది గ్రంథాలు అనువాదాలుగా మిగిలిపోయాయి.

ఇప్పుడు తెలుగు దినపత్రికలలో కనిపించే తెలుగు భాష లిపి వరకే పరిమితం. 75 శాతం సంస్కృత పదాలను వాడి, తెలుగు వచ్చిన వాళ్లను కూడా చదువురాని వాళ్లుగా మారుస్తున్నారు. ఈ సంస్కృతీకరణ రోగం మనకు నన్నయ నాటి నుండి మొదలైంది. నన్నయ మహాభారతాన్ని అనువాదం చేసినప్పుడు 50 శాతం పైగా సంస్కృత పదాలను వాడాడు. 12వ శతాబ్దంలో పాల్కురికి సోమనాథుడు, 'బసవ పురాణం' అన్న గ్రంథాన్ని తెలుగు ద్విపదలో రాసి, తెలుగు సంస్కృతానికి సమానం అని చాటి చెప్పాడు. తరువాత వచ్చిన కవులు తిక్కన, పోతన పాల్కురికి దారిలో నడిచారు. కృష్ణదేవరాయల అష్టదిగ్గజాలను భాష విషయంలో అష్ట దరిద్రులని చెప్పవచ్చు. వీరు తమ రచనలతో తెలుగు సంస్కృతీకరణను మరొక్క మెట్టు ఎక్కించారు.

**ప్రత్యేక వ్యాసం**

1921లో గిడుగు రామ్మూర్తి పంతులు గారు మనం మామూలుగా మాట్లాడే తెలుగు పదాలను వాడక, ఎవ్వరికీ అర్థంకాని సంస్కృత పదాలు వాడడం మంచిది కాదని బ్రిటిష్ ప్రభుత్వానికి సలహా ఇచ్చాడు. స్వాతంత్ర్య సమరంలో గురజాడ అప్పారావు లాంటి కవులు ప్రజలను ఉద్రేకపరచడానికి తేట తెలుగులో కవితలు రాశారు. గత 50 సంవత్సరాల సినిమా పాటల్లో తేట తెలుగు పదాలు ఎక్కువగా వున్నవే ప్రజాదరణ పొందాయి. కమ్యూనిస్టుల విప్లవాలు కూడా దీనికి నిదర్శనం. వారపత్రికలు, సినిమాలు కొంతవరకు తేటతెలుగు వాడకం పెంపొందిస్తుంటే, మన విశ్వవిద్యాలయాలు సంస్కృత గ్రంథాలలో పరిశోధన (Research) చేసిన వారికి తెలుగు Ph.D. పట్టాలు ఇవ్వడం మొదలు పెట్టారు. ఇప్పుడు తెలుగు Ph.D. లు తేట తెలుగులో ఒక పేజీ వ్యాసం రాయలేరంటే అతిశయోక్తి కాదు. వీరి దృష్టిలో సంస్కృతం దేవభాష, తెలుగు నీచ భాష. తెలుగు పదాలను వాడితే అది పేశి అని, గ్రామ్యం అని, అనాగరికం అని చిన్నచూపు చూస్తారు.

గత ఇరవై ఏళ్లుగా మన దేశంలో హిందీ టి.వి. ప్రచారం ఎక్కువ అయ్యింది. తెలుగు విలేకరులు తమ సోమరితనాన్ని కప్పివుచ్చుకోవడానికి, హిందీ వార్తలలో వున్న సంస్కృత పదాలను గుడ్డిగా తెలుగులో వాడటం మొదలుపెట్టారు. తెలుగు భాష సంస్కృతీకరణ నన్నయ నాటి నుండి ఆరంభమైంది. గత రెండు దశాబ్దాలలో దీని వేగం తాబేలు నడక నుండి దుప్పి పరుగుగా మారింది. ఈ సంస్కృతీకరణ మన పేర్లలోకి కూడా పాకింది. ఈరోజు చెన్నయ్య, పుల్లయ్య, ఎల్లమ్మ అన్న పిల్లల పేర్లు మచ్చుకు కూడా కనిపించకుండా పోతున్నాయి. ఇక దేవాలయాల గురించి నేను వేరే చెప్పనవసరం లేదు. దేవుని అర్చనలు (మంత్రాలు) అన్నీ సంస్కతంలోనే. చదువుకున్నవాళ్లు కూడా ఈ సంస్కృత మంత్రాలు విని అర్థంకాక బసవన్న గంట కొడితె గంగెద్దు తల వూపినట్లు, పూజారి గంటకు తలవూపి వస్తారు. హిందూ- మతంలో మూఢనమ్మకాలు, ఆచారాలు (Rituals) పెరగడానికి ఇది

ముఖ్య కారణం. ఈ తెలుగు సంస్కృతీకరణ 'బానిస ఆలోచన'కు ఒక మచ్చు తునక అని చెప్పవచ్చు.

ఇంగ్లీష్ భాషా ప్రవీణులు తమ భాషలో 11 శాతం అసలైన ఇంగ్లీష్ పదాలు, మిగతా 89 శాతం అరువు తెచ్చుకున్నవి లేదా శాస్త్రీయంగా పుట్టిన పదాలని చెపుతారు. న్యూయార్కు టైమ్స్ దినపత్రికలో ఒక పేరాగ్రాఫ్ తీసుకొని పదాలను విభజిస్తే, 70 శాతం పదాలు అసలైన ఇంగ్లీష్ భాషకు చెందినవి, మిగతా 30 శాతం పదాలు అరువు తెచ్చుకున్న పదాలలో నుంచి వచ్చినవి. ఇంగ్లీష్ దినపత్రికలు ఇలాంటి క్రమశిక్షణ పాటించడంతో, ఉన్నత పాఠశాల వరకు చదివిన విద్యార్థి ఎంత క్లిష్టమైన విషయమైనా చదివి అర్థం చేసుకోగలిగే అవకాశం ఉంటుంది. తెలుగు దినపత్రికలలో ఇలాంటి క్రమశిక్షణ లేదు. తెలుగు విలేకరులు 70 శాతం సంస్కృతం, ఇంగ్లీష్, ఉర్దూ పదాలను వాడతారు. దీనితో కళాశాల వరకు చదువుకున్నవాళ్లు కూడా అసలైన విషయాన్ని పక్కకు పెట్టి, ఈ 70 శాతం పదాలతో సతమతమౌతున్నారు.

*సంస్కృత పదాలను ఎలా తెలుగీకరణ చేయాలి?*

